# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం | 12 | జూన్ | 2024 పేజీలు: 5


## బడి బస్సులు భద్రమేనా!?

### నేటి నుంచి బడులు ప్రారంభం



కొండమల్లేపల్లి ,జూన్ 11 ,ప్రజా జ్యోతి: ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్నెస్ పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టరా !? ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారా లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం ఎంత ముఖ్యమో భద్రంగా ఇంటికి చేరడం అంతే ప్రధానం.కొండమల్లెపల్లి మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను తరలించేందుకు ఉపయోగిస్తున్న ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని ఆయా యజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని రవాణా శాఖ అధికారులను పలువురు కోరుతున్నారు. ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలాగటమడుతున్న వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా అనుభవం లేని, అర్హత లేని డ్రైవర్లను విధుల్లో చేర్చుకోవద్దని పాఠశాల యాజమాన్యలను వారు హెచ్చరిస్తున్నారు.




- బడిబాట ద్వారా ప్రభుత్వ పాఠశాలల దుస్థితి మారేనా ?
- ప్రైవేట్ పాటశాలల అడ్మిషన్లు ఫుల్ జోష్

# నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

హాలియా,జూన్11(ప్రజా జ్యోతి) : నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడం ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. దీనిలో భాగంగానే ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నాగార్జునసాగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 3 నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఏ రోజున ఎవరేం చేయాలనే మార్గదర్శకాలను ఇటీవల అధికారులు విడుదల చేశారు.నిర్ణయించిన తేదీల్లో ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఉపాధ్యాయులు తమ పరిధిలోని గ్రామాలు శివారు ప్రాంతాలు తండాలు వెనుకబడిన ప్రాంతాలకు వెళ్ళవలసి ఉంటుంది. చదువుకోని పిల్లలను గుర్తించి వారిని సమీప అంగన్వాడి కేంద్రాలలో పాఠశాలలో చేర్పించడం ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశాలు పెంచడం పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అమలు పరుస్తున్న మధ్యాహ్న భోజన పథకం,ఇతర పథకాలపై అవగాహన కల్పించడం బడిబాట ముఖ్య ఉద్దేశం.స్థానిక ప్రజా ప్రతినిధులు,స్వయం సహాయక బృందాలు ఎన్జీవోల సహకారంతో బడిబాట కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని విద్యాశాఖ అధికారులు కోరారు.జూన్3 నుంచి 19 వ తేదీ వరకు ఏ రోజున

..మిగతా 2లో

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు



హుజూర్ నగర్ జూన్ 11 (ప్రజా జ్యోతి): సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హుజూర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు మంగళ వారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత కొద్ది రోజులుగా జిల్లా లోని హుజూర్ నగర్ సర్కిల్ పోలీసు స్టేషన్ పరిధిలోనీ కొంత మంది ప్రజలు సైబర్ మోసాలకు గురి అవుతున్నారనీ, అవి క్రింది విదంగా ఉంటాయని తెలిపారు. మేము పోలీసులము లేదా బ్యాంక్ వారము అని చెప్పి మీకు (ఓటిపి) పంపించి దాని ద్వారా డబ్బులు ట్రాన్సఫర్ చేసుకుంటారు. మాజీ ఏఎస్ఐ లేదా పి.సి బ్యాంక్ మేనేజర్ గతం లో నేను ఏఎస్ఐ అని చెప్పి డబ్బులు ట్రాన్సఫర్ చేపించుకున్నారు. అట్టి విషయంలో కేసులు కూడా చేయడం జరిగింది. ఆన్లైన్ మీకు గిఫ్ట్ లు వచ్చినవి అని ఒక లింక్ పంపిస్తారు. మీ యొక్క ఏటీఎం బ్లాక్ అయింది అని చెప్పి, దానికి సంబందించిన వివరాలు అడుగుతారు.మీ యొక్క బ్యాంక్ అక్కౌట్ కి ఆధార్ లింక్ చెయ్యాలి అని వివరాలు అడుగుతారు మీరు ఇంటి వద్దనే ఉండి పార్ట్-టైమ్ ఉద్యోగం చెయ్యొచ్చు అని మీ యొక్క వివరాలు అడుగుతారు.

క్రెడిట్ కార్డ్స్ అని చెప్పి మీ యొక్క కేవైసీ వివరాలు అడుగుతారు. మీకు ఆన్లైన్ లో ఫేస్ బుక్ , ఇన్స్టాగ్రామ్ లలో వస్తువులు తక్కువుగా వాస్తవి అని చెప్పి నమ్మిస్తారు. ఫేస్-బుక్ లలో తెలియని వారు మీకు

..మిగతా 2లో

# ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

**నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకానికి శ్రీకారం**

**లక్కీ డ్రా తీసి బెస్ట్ అవైలబుల్ పథకానికి విద్యార్థిని విద్యార్థుల ఎంపిక**

**జిల్లా రెవిన్యూ అధికారి రాజ్య లక్ష్మి**

నల్లగొండ జూన్ 11(ప్రజాజ్యోతి): ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకంలో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1వ తరగతి, 5వ తరగతి ఎస్సి విద్యార్థిని, విద్యార్థులను బెస్ట్ అవైలబుల్ పథకం ద్వారా ఎంపిక చేశారు. మంగళవారం నల్గొండ కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్ లో జిల్లా రెవిన్యూ అధికారి రాజ్య లక్ష్మి డ్రా తీసి బెస్ట్ అవైలబుల్ పథకానికి

..మిగతా 2లో



# నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

మొదటి పేజీ తరువాయి...

ఏం చేయాలనే వివరాలతో కూడిన షెడ్యూల్ ను విద్యాశాఖ ప్రకటించింది.అయితే కొన్నిచోట్ల మినహా మిగతా ప్రాంతాల్లో ఎక్కడ ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటికి విద్యార్థులు తల్లిదండ్రులను కలసిన దాఖలాలు కనిపించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడక్కడ విద్యాశాఖ అధికారులు పాల్గొన్న కార్యక్రమాలు మాత్రమే కనిపించి. చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి.

ప్రైవేట్ పాఠశాలల అడ్మిషన్లు ఫుల్ జోష్ వేసవి సెలవులు ముగియకముందే ప్రైవేట్ యాజమాన్యాలు విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా భారీ అడ్మిషన్లు చేర్చుకున్నాయి. అంతేకాక పాఠశాల యాజమాన్యం టీచర్లకు టార్గెట్ పెట్టి కమిషన్లు అందజేస్తూ విద్యార్థుల ఫీజులపై అదనపు భారం పెద్ద ఎత్తున పెంచుతున్నాయి.గత కొన్నేళ్లుగా ప్రైవేట్ యాజమాన్యాలు ప్రతి పాఠశాలలో డ్రస్సులు మెటీరియల్ పుస్తకాలు రకరకాల పేర్లతో కొత్త కొత్త కోర్సుల ద్వారా పిల్లల భవిష్యత్తు బాగుంటుందని నమ్మబలికి వేలకు వేలు ఫీజులు వసూలు చేయడం పొరపాటిగా మారింది.ఈ ఏడాది నుంచి కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఏ పాఠశాలలో నైనా మెటీరియల్ పుస్తకాల పేరుతో డబ్బులు చేస్తే ఆట్టి పాఠశాల పై చర్యలు ఉంటాయని తెలపడంతో పాఠశాల యాజమాన్యాలు వారి పందాను మార్చుకున్నట్లు తెలుస్తోంది.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపి మీతో న్యూడ్ గా వీడియో కాల్ మాట్లాడి దానిని రికార్డు చేసి మిమ్మలను బ్లాక్-మెయిల్ చేసి మీ నుండి డబ్బులు డిమాండ్ చేస్తారు, మీకు ఆన్లైన్ లో టాస్క్ లు అని చెప్పి దానికి మీకు డబ్బులు వాస్తవి అని నమ్మించి మీ డబ్బులు కాజేస్తారు మీకు మాయమాటలు చెప్పి క్యూఆర్ కోడ్ లు పంపించి వాటిని మీరు స్కాన్ చేయగానే డబ్బులు కాజేస్తారు. మీకు ఆన్లైన్ లో లింక్ లు పంపి వాటి ద్వారా మీ ఫోన్/కంప్యూటర్ లను హ్యాక్ చేసి మీ యొక్క వివరాలు దొంగాలిస్తారు. ఎవ్వరూ అయిన మేము పోలీసు వారిమి అని చెప్పితే డబ్బులు పంపించ వద్దు అని ఇంకా అనేకమైన రూపాలలో మిమ్మలను నమ్మించి మీ యొక్క వివారాలు సేకరించి వాటి ద్వారా మీ పేరు మీద సిమ్ కార్డ్స్ మరియు బ్యాంక్ అక్కౌంట్ లు తీసుకొని వాటి ద్వారా ఆన్లైన్ ఫ్రాడ్ లు చేస్తారు, మన హుజూర్ నగర్ సర్కల్ లో మొత్తం 51 కేసులలో మొత్తం 96 లక్షల రూపాయలు పోగొటుకున్నారు, వాటిలో వెంటనే ఫ్రాడ్ అని గమనించి సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చెయ్యడం వలన అట్టి డబ్బులు పుట్ ఆన్ హోల్డ్ బ్యాంక్ (ఫ్రీజ్) కావడం జరుగుతుంది, ఫ్రీజ్ అయిన డబ్బుల కోసం మేము బ్యాంక్ కి మరియు అట్టి అక్కౌంట్ హోల్డర్స్ కి నోటిస్ లు పంపి కోర్ట్ వారి ఉత్తర్వులతో మేము మొత్తం 26 లక్షల రూపాయలు రికవరీ చేయడం జరిగింది, కావున హుజూర్ నగర్ సర్కల్ పరిధిలోని ప్రజలకు సైబర్ ఫ్రాడ్ లు గమనించి జాగ్రతగా ఉండగలరాని మా యొక్క విజ్ఞప్తి, ఒకవేళ సైబర్ మోసాలు జరిగినచో వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చెయ్యగలరని తెలిపారు.

# పిడుగుపాటుకు బేగంపేటలో పాడి ఆవు మృతి



రాజాపేట జూన్ 11 (ప్రజాజ్యోతి): రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో సోమవారం సాయంత్రం పిడుగుపాటుకు పాడి ఆవు మృతి చెందింది. భారీ ఉరుములు మెరుపుల వర్షం తో పాటు పిడుగు పడడంతో మూల సాయిలు అనే రైతుకు చెందిన పాడి ఆవు వ్యవసాయ పొలంలో మృతి చెందింది. సుమారు 60 వేల రూపాయల విలువైన పాడి ఆవు మృతి చెందడంతో రైతుతోపాటు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానిక నాయకులు కోరుతున్నారు.

# ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య

మొదటి పేజీ తరువాయి...

విద్యార్థిని విద్యార్థుల ఎంపిక ను ప్రారంభించారు. ఈ పథకానికి 134 మంది విద్యార్థిని విద్యార్థులను ఒకటవ తరగతి కి ఎంపిక చేయగా, మరొక 20 మంది విద్యార్థిని, విద్యార్థులను అధనంగా ఎంపిక చేశారు. అలాగే 137 మంది విద్యార్థిని విద్యార్థులను 5వ తరగతికి ఎంపిక చేశారు. 5 వ తరగతిలో సైతం మరొక 20 మందిని అదనంగా ఎంపిక చేయడం జరిగింది. ఎవరైనా నిర్దిష్ట సమయంలో జాయిన్ కానీ ఎడల అదనంగా ఎంపిక చేసిన 20 మంది నుండి ఆ సీట్లని నింపుతారు. డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి తో



పాటు, గిరిజన సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి రమేష్, తదితరులు ఉన్నారు.

# బడా కార్పొరేట్ల చేతిలో బంది అయిన భారతదేశం

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ పక్షనేత జూలకంటి రంగారెడ్డి




హుజూర్ నగర్ జూన్ 11 ( ప్రజా జ్యోతి): బడా కార్పొరేట్ల చేతిలో భారతదేశం బందీ అయిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ శాసనసభ పక్షనేత జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనివాసపురం గ్రామంలో హుజూర్నగర్ జోన్ పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాయి వాలా అని చెప్పుకుంటూ 10 సంవత్సరాలు గా ప్రభుత్వ ఆస్తులను అమ్మి పేద మధ్యతరగతి ప్రజలపై ఇష్టానుసారంగా, పన్నులు వేస్తూ బడా కార్పొరేట్లకు దోచిపెట్టిన మోడీ మరోమారు మిత్రపక్షాల సహాయంతో అధికారంలోకి వచ్చారని అన్నారు. రాముని పేరుతో , కాశ్మీర్ పేరుతో దేశం అంతా ఓట్లు దండుకున్న మోడీ అయోధ్య, కాశ్మీర్ లో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థులు ఓడిపోయారు. గతంలో కంటే ప్రస్తుత వామపక్షాల బలం పెరిగిందని, కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్లో వామపక్షాలు బలపడుతున్నాయని అన్నారు. గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఇష్టానుసారంగా పాలన చేసి కేసీఆర్ ను తెలంగాణ ప్రజలు ఫామ్ హౌస్కే పరిమితం చేశారని, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన రైతు రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్ పింఛన్లు పెంపు వంటి హామీలను అమలు చేయాలని, చెయ్యకపోతే ఎర్రజెండా అండతో కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వంపై వారి పనితీరును బట్టి ప్రజా పోరాటాలు చేయవలసి ఉంటుందని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకురాలు తంగేళ్ల వెంకట చంద్ర జండా ఆవిష్కరణతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపుపండు కొలిశెట్టి యాదగిరిరావు జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి దుగ్గీ బ్రహ్మం వటెప్పు సైదులు పాండు నాయక్ మండల కార్యదర్శియుపోసన బోయిన హుస్సేన్ బాలు నాయక్, సుందర మౌళేశ్వర రెడ్డి వ్య కాస జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు సిఐటి జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను నాయకులు మదూరి నరసింహ చారి తంగెళ్ల గోపారాజు వెంగల్రెడ్డి నారాయణరెడ్డి నూకాల లక్ష్మీనరసమ్మ పారుపల్లి శ్రీనివాసరావు(శ్రీ శ్రీ)తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శివయ్యస్వామికి ఘటాభిషేకం

గరిడేపల్లి జూన్ 11(ప్రజా జ్యోతి): శివాలయం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో మంగళవారం స్వామివారికి ఘటాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గణపతి పూజ చేసిన అనంతరం రుష్య శ్రుంగ పూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. గ్రామంలోని భక్తులందరూ బిందెలను పసుపు కుంకుమ తో అలంకరణ చేసుకొని ఆయా బిందెలతో నీరు తీసుకువచ్చి శివయ్య స్వామి పూర్తిగా నీటిలో మునిగిపోయేంతవరకు అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదమూర్తులు శ్రీరామకవచం సుబ్రమణ్య శాస్త్రి,ఇరువంటి సత్యనారాయణ శాస్త్రి, కొంపెల్ల కృష్ణశాస్త్రి, శివాలయం చైర్మన్ నలజాల రామారావు, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, ఎడ్ల అంజన్ రెడ్డి, రావుల ముత్యాలు,కొలిపాక రాము, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టిఈ 2009 యాక్ట్ ని అమలు చేయాలి

## బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డీఈఓ కు వినతిపత్రం




నల్గొండ -జూన్ 11 (ప్రజా జ్యోతి): విద్యా హక్కు చట్టం ఆర్టీఈ 12(1)(సి) ద్వారా అన్ని ప్రయివేట్ మరియు కార్పొరేట్ స్కూల్స్ లో ఉచిత అడ్మిషన్లు అయ్యేలా చొరవ తీసుకోవాలి.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న ఖచ్చితమైన నిబంధనలేమి పెట్టరాదు అయినా. వీటి అమ్మకాలకు పాఠశాలలల్లో కౌంటర్లు ఏర్పాటు చేయకుండా చూడండి., పాఠశాల యజమాన్యాలు సూచించిన చోటు కొనకుండా చూడండి. అలాగే పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్ ఐఐటి ఒలంపి యాడ్,కాన్సెప్ట్,ఈటెక్నో అనే తోకలు తగిలించినవి,తొలగించాలి. ఐదు శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలి అనే అంశం. వసూలు చేసిన ఫీజుల్లోంచి 50% మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలి అనే అంశం పై సమగ్ర విచారణ చేయాలీ. ప్రతి ఏడాది వార్షికనివేదికలు, ఆడిట్ రిపోర్ట్ను ప్రభుత్వానికి సమర్పించలేని పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి.అధిక ఫీజుల నియంత్రణ చేపట్టాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం తో బోధన జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని మనవి. పై అంశాలను తెలియజేస్తూ బి ఎస్ ఎఫ్ ఐ నల్గొండ జిల్లా ఇన్చార్జి కర్ల ప్రేమనంద్ రాష్ట్ర కార్యదర్శి డీఈవోకి వినతిపత్రం అందజేశారు.

# నీట్ పరీక్షలో అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి

## ఆల్ ఇండియా స్టూడెంట్ సోషల్ సర్వీస్ (ఏఐఎస్ఎస్)

కొండమల్లేపల్లి,జూన్ 11, ప్రజా జ్యోతి: దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని

ఏఐఎస్ఎస్ కొండమల్లేపల్లి మండల నాయకులు కుందారపు అజయ్ డిమాండ్ చేశారు. మే 4వ తేదీన పరీక్షలు పెట్టారని, దేశవ్యాప్తంగా 24 లక్షల మంది పరీక్షలు రాశారన్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి 1,40,000 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు. ప్రకటించిన ఫలితాల్లోఒకే సెంటర్లో పరీక్షలు రాసిన ఆరుగురు విద్యార్థులకు అందరికీ 720 మార్పులు రావటం అవకతవకలకు నిదర్శనమన్నారు. అక్రమాలు జరిగాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. పిల్లల జీవితాలతో ఆడుకోవటం సరికాదన్నారు. అందువల్ల ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ ఆధారంగా మెడికల్ సీట్లను కేటాయించాలన్నారు. పరీక్షలు నిర్వహించిన ఎన్ టిఏ డైరెక్టర్ సుబోధ్ కుమార్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్ రద్దుచేసి మళ్లీ పరీక్షలు పెట్టకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# ఆర్డీఓకి వినతి పత్రం అందజేత

## ఉపాధ్యాయులను ఊరి బాట పట్టించాలి : పర్నె శివా రెడ్డి

చౌటుప్పల్ జూన్ 11 (ప్రజాజ్యోతి): ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను పట్టణాల నుంచి పల్లె బాట పట్టించాలని కోరుతూ ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డి కి జనసేన పార్టీ చౌటుప్పల్ మండల కమిటీ అధ్యక్షుడు పర్నె శివ రెడ్డి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు గతం లో ఉద్యోగం చేసే గ్రామాల్లోనే నివాసం ఉండే వాళ్ళని, బడి బాగు కోసం, పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేసేవారని తెలిపారు. ఉపాధ్యాయులు గ్రామాలలో



నివాసం ఉన్నట్టయితే ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులకు యూనిఫారం ప్రవేశపెట్టాలని కోరారు. రకరకాల వస్త్రాలు ధరించడం వల్ల ఉపాధ్యాయుల గౌరవం తగ్గుతుందన్నారు. తక్కువ సంఖ్యలో విద్యార్థులు ఉన్న పాఠశాలలను విలీనం చేసి “సెమీ గురుకుల పాఠశాలలు”గా మార్చాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని సరిదిద్దేందుకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం చిరు తిండి అందించాలన్నారు పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థలకు అప్పగించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు.



# అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్.పి.ఆర్ పాఠశాలను రద్దు చేయాలి

## పాఠశాల ముందు విద్యార్థి సంఘాల నేతల ధర్నా

కొండమల్లేపల్లి,జూన్ 11 ,ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్ పి ఆర్ ప్రైవేటు పాఠశాలలను రద్దు చేయాలని పాఠశాల దగ్గర విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చేర్చుకుంటున్నారని వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలకు సంబంధించిన అనుమతులు ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు డీఈఓ నుండి ఎలాంటి అనుమతులు రాలేదని అన్నారు. పాఠశాలకు ఫైర్, ఎన్ ఓ సి, గ్రామపంచాయతీ అనుమతి లాంటివి ఏమి రాకున్నా యాజమాన్యం నడపడం సరైంది కాదని, విద్యాశాఖ అధికారులు యాజమాన్యాల తోటి కుమ్మక్కై విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 46 ని ప్రకారం యాజమాన్యం అన్ని రకాల అనుమతులు తెచ్చుకోవాలని,అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్,డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఏబీవీపీ జిల్లా నాయకులు అఖిల్,ఆకాష్,వైయస్సార్ విద్యార్థి సంఘం నాయకులు సిరాజ్ ఖాన్, విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్‌పై దాడి పోచంపల్లిలో నిరసన



భూదాన్ పోచంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి): ఫోటోగ్రాఫర్ పై దాడికి నిరసనగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల గణేష్ మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఓ శుభకార్యానికి పులమోని లింగస్వామి అనే ఫోటోగ్రాఫర్ ఫోటోలు తీసేందుకు వెళ్ళాడు. శుభకార్యానికి హాజరైన బంధువులు ఫోన్లో ఫోటో తీయమని ఫోటోగ్రాఫర్ ని అడగా ప్రోగ్రాం హడావుడిలో ఉండి అతను ఫోటో తీయకపోవడంతో సహనం కోల్పోయిన బంధువులు ఫోటోగ్రాఫర్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరచడం జరిగింది అని ఈ దాడిని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఇటువంటి దాడులు జరగకుండా అరికట్టాలని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి మక్తాల కృష్ణ, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమ విష్ణు, కార్యవర్గ సభ్యులు రాయబండి వెంకటాచారి, గోదాసు శేఖర్, దొడ్డమోని వంశీధర్, చెక్క మల్లేష్, దోర్నాల నందు, కృష్ణానందం, పెండెం బాల లింగం, దోర్నాల రత్నం, గంజి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంగళవారం బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ఆర్ ) నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన 40మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల వివాహం కుటుంబానికి భారం కాకూడదని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా గత ప్రభుత్వం అందించిన దానికి అదనంగా ప్రోత్సాహం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిబాబు, గిర్ధవర్ లు టి. రామకృష్ణ, బి. సత్యనారాయణ, అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, కౌన్సిలర్లు గంధం రామకృష్ణ, జానీబాషా, నాయకులు మంద సైదులు, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి,బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# నల్ల బ్యాడ్జీలతో ఫోటో, వీడియో గ్రాఫర్ల నిరసన

చౌటుప్పల్ జూన్ 11 (ప్రజాజ్యోతి): సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి పై పూటపాక లో జరిగిన దాడిని ఖండిస్తూ సోమవారం చౌటుప్పల్ మండల ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు గౌడ్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో నల్ల బ్యాడ్జీలతో జాతీయ రహదారిపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు తోర్పునూరి సాయిలు గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ పై దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలి డిమాండ్ చేశారు. గాయల పాలైన ఫోటోగ్రాఫర్ లింగస్వామి కి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ ఫొటోగ్రఫీ రంగంలో ఉన్న ప్రతి ఒక్కరు కూడా అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ఫోటోగ్రాఫర్లందరూ ఐకమత్యంగా ఉండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు విశ్వనాధ్ చంద్రశేఖర్. చింతల గణేష్, మెట్టు రామచంద్రారెడ్డి,ఉపాధ్యక్షుడు కాటంరాజు గౌడ్, కోశాధికారి వనం రుషి, సహాయ కార్యదర్శి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, కత్తుల ప్రవీణ్, కందగట్ల కృష్ణ, భీమనపల్లి బలరాం, పగడాల శంకర్, ఎంఎస్ఆర్ రవి, భారత మధు, పల్లెర్ల సుజిక్, మాధవాచారి నాని, దేశ గొని రాజు, బొడిగె ప్రభాకర్, జాజుల రామకృష్ణ, నల్లంకి మహేష్, వంశీ, నిశాంత్, కత్తుల రవి, కత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు పెట్టుబడి సాయం నేటికీ అందలే..?

**అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలి**
**రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి**
**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా**




భూదాన్ పోచంపల్లి, జూన్ 11 (ప్రజాజ్యోతి): వానకాలం మొదలైనా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం నేటికీ అందించ లేదని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సహాయం అందించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం కార్యాలయంలో భూదాన్ పోచంపల్లి మండల,పట్టణ కమిటీల సంయుక్త సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు అధ్యక్షతన ముఖ్య అతిథిగాలుగా నర్సింహా పాల్గొని మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో ఈ నెల 15,16 తేదీలలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను సిపిఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా పిలుపునిచ్చారు. జిల్లాలోని ముఖ్యమైన సిపిఎం కార్యకర్తలకు ప్రస్తుత దేశ, రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పులు దానికి అనుగుణంగా తీసుకోబోయే పోరాటాల గురించి కార్యకర్తలను రాజకీయంగా సిద్ధం చేయడానికి భువనగిరి పట్టణంలోని వైయస్సార్ గార్డెన్ లో 15,16 తేదీలలో క్లాసులు నిర్వహిస్తున్నామని ఈ క్లాసులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. వీరయ్య, పోతినేని సుదర్శన్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మిరియం వెంకటేశ్వర్లు బోధిస్తారని నర్సింహా తెలియజేశారు. అలాగే భూదాన్ పోచంపల్లి మండలంతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లాలో నూటికి 99 మంది రైతులు దొడ్డు రకం వడ్లను పండిస్తారని రాష్ట్ర ప్రభుత్వమేమో సన్న రకాలకే బోనస్ ఇస్తామని అనడం కరెక్ట్ కాదని అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని నర్సింహా కోరారు. అన్ని వ్యవసాయ మార్కెట్లలో రైతులకు సబ్సిడీల మీద అన్ని రకాల విత్తనాలు అందించాలని నర్సింహా కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాల్ నర్సింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, మంచాల మదు, మండల, పట్టణ కమిటీ సభ్యులు నెలకంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, కలుకూరి భిక్షపతి, గూడూరు కృష్ణారెడ్డి, గూడూరు రాంరెడ్డి, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకంలో ఉచిత కరెంట్ కు ఎంపిడిఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలి

**కొండ మల్లేపల్లి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు**



కొండమల్లేపల్లి,జూన్ 11, ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గ్రామ ప్రజలు గ్రామాలలో గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు (జీరో బిల్) రాని వారు ఎవరైనా ఉంటే మీ యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు,కరెంటు బిల్ పేపర్,ప్రజా పాలన రశీదు జిరాక్సులను కొండమల్లేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కొండ మల్లేపల్లి మండల వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు మండల ప్రజలను కోరడం జరిగింది.

## ఘనంగా శ్రీ లింగమంతుల సౌడమ్మ తల్లి జాతర

**పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్**



మిర్యాలగూడ, జూన్ 11,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని తక్కెళ్లపహాడ్ గ్రామంలో మంగళవారం శ్రీ లింగమంతుల సౌడమ్మ తల్లి జాతర కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడు ఆనవాయితీగా నిర్వహించే జాతర కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్) ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కోలాటాలతో, మంగళ వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాల అనంతరం, దేవత కరవాలాలను తిప్పుతూ ఎమ్మెల్యే సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## ఏఈఓల మీద సస్పెన్షన్ ఎత్తివేయాలని వినతి

కోదాడ టౌన్ జూన్ 11 ( ప్రజా జ్యోతి): ఏఈవోల మీద సస్పెన్షన్ ఎత్తివేయాలని పలువురు ఏఈవోలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో ని రైతు వేదికలో డివిజన్ ఏ ఈ ఓ ల సమావేశం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ జీలుగ విత్తనాల విక్రయాల్లో ప్రమేయం లేకున్నా కూడా మహబూబాబాద్ జిల్లా తొర్రూరు లో ముగ్గురు ఏఈఓ లు జమున, దీపిక, అరవింద్ లను సస్పెండ్ చేయడాన్ని ఖండించారు. ఈ విషయం మీద నిష్పక్షపాతమైన విచారణ జరిపించాలని కోరారు.గ్రామాలలో వ్యవసాయ సీజన్ సమయం లో రైతులకు అనుసంధానంగా ఉండేటువంటి ఏఈఓ లను సస్పెండ్ చేయటం బాధాకరమని, ఏఈఓ ల సస్పెన్షన్ వెనక్కి తీసుకోవాలని కోదాడ డివిజన్ వ్యవసాయ విస్తరణ అధికారులు వ్యవసాయ సహాయ సంచాలకులు మూర్తి రాజగోపాలరావు కు వినతిపత్రం అందించి కోరారు.ఈ కార్యక్రమంలో ఏవో లు, ఏఈవోలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సయ్యద్ ఫయాజ్**



దేవరకొండ, జూన్ 11(ప్రజా జ్యోతి ) దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యే బాలు నాయక్ కు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సయ్యద్ ఫయాజ్ ప్రభుత్వ అధిష్ఠానాన్ని కోరారు.మంగళవారం దేవరకొండ పట్టణంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి గడప గడపకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కుందూరు రఘువీరారెడ్డికి 60 వేల మెజార్టీ దేవరకొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో అందించడం జరిగింది అన్నారు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి సమస్యల పట్ల ఎన్నో పోరాటాలు నిర్వహిస్తూ దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన వ్యక్తుల్లో బాలు నాయక్ ఒకరన్నారు.ఓ పక్క నియోజకవర్గంలో గిరిజన ప్రజల కోసం, లంబాడి హక్కుల కోసం ముందుండి పోరాడి ప్రభుత్వాల దృష్టికి బాలు నాయక్ తీసుకువెళ్లారన్నారు. ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గం సాగు త్రాగునీటికి అల్లాడుతున్న విషయాన్ని పలుమార్లు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టి శ్రీశైల సొరంగ మార్గానికి శంకుస్థాపన చేశారన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ ఎస్టి కోట కింద మంత్రి పదవి ఇచ్చినట్లయితే ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల కోసం వారు ఎల్లప్పుడూ పని చేస్తారన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అడుగుజాడల్లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయకు నడుచుకుంటూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. వారికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే శ్రీశైల స్వరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయిస్తారని వారు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం లో అత్యధిక శాతం గిరిజనులు ఉన్న ప్రాంతం అన్నారు. రాష్ట్ర రాజధానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరకొండ నియోజకవర్గానికి ఐటి కంపెనీ లాంటి సంస్థను తీసుకొచ్చినట్లైతే ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల యువజన విద్యార్థులు ఉపాధి పొందుతారన్నారు అని తెలిపారు..

# మదర్ డైరీ కార్మికులకు రెగ్యులరైజ్

**కార్మికుల జీవితాల్లో వెలుగులు**



రాజాపేట, జూన్ 11 (ప్రజా జ్యోతి) : నల్లగొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార యూనియన్ మదర్ డైరీ లో 15 నుండి 20 సంవత్సరాల నుండి అసైన్ మెంట్ పద్ధతి పై పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయనున్నట్లు మదర్ డెయిరి చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. పాలకవర్గం ఈ మేరకు తీర్మానం చేసినట్లు తెలిపారు. సుమారు 258 మంది కార్మికులకు లబ్ది చేకూరనున్నదని తెలిపారు. పదోన్నతులు మరియు రెగ్యులర్ చేయు విషయంలో పూర్తి పారదర్శకతతో వ్యవహరిస్తామని ఇతరులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని సందర్భంగా సూచించారు. కార్యక్రమం లో పాలక వర్గ సభ్యులు చింతలపురి వెంకట్ రాం రెడ్డి ,గొల్లపల్లి రాం రెడ్డి , మండడి ప్రభాకర్ రెడ్డి , కస్తూరి పాండు , కోట్ల జలెందర్ రెడ్డి.చల్లా సురేందర్ రెడ్డి, గూడూరు శ్రీధర్ రెడ్డి ,పిరంగి వెంకట్ రాం రెడ్డి ,రచ్చ లక్ష్మి నరసింహా రెడ్డి , కందాల అలివేలు రంగా రెడ్డి , కర్నాటి జయశ్రీ ఉప్పల్ రెడ్డి , డెయిరి మేనేజింగ్ డైరెక్టర్ బి. కృష్ణ పాల్గొన్నారు.

# అంగన్వాడీలను అభివృద్ధి చేసుకోవాలి

**కస్తూరి ఫౌండేషన్ ద్వారా 4.80 లక్షలతో అంగన్వాడీ నిర్మాణం**

**అంగన్వాడీనీ ప్రారంభించిన ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్**



సంస్థాన్ నారాయణపురం, జూన్ 11, (ప్రజాజ్యోతి) : గ్రామాలలోని అంగన్వాడీ పాఠశాలలను ప్రజలే అభివృద్ధి చేసుకోవాలని కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం లచ్చమ్మ గూడెం గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4.80 లక్షల రూపాయలతో




అంగన్వాడి భవనం నిర్మించారు. మంగళవారం కస్తూరి శ్రీ చరణ్ జన్మదిన పురస్కరించుకొని ఆయన చేతుల మీదుగా అంగన్వాడి భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను పాఠశాలలను పటిష్టంగా తయారు చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్తు కోసం ఇక్కడి నుంచి పిల్లలలకు చదువుపై గట్టి పట్టును సాధించేలా చేయాలన్నారు. అలాగే పేద పిల్లలు చదువుకు దూరం కాకూడదని అన్నారు. చిన్నపిల్లలకు మంచి పౌష్టికాహారం అంగన్వాడి కేంద్రాలలో లభిస్తుందన్నారు. అంగన్వాడీ కేంద్రానికి ఆట వస్తువులు ,గ్యాస్ స్టవ్, పప్పు కుక్కర్ ,కుర్చీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జే అలివేలు, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీలత, టీచర్ అలుగువెల్లి నిరూప, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో కస్తూరి శ్రీ చరణ్ పుట్టినరోజు వేడుకలను ఫౌండేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యుడు వీరమల్ల కార్తీ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోతులాపురం మాజీ సర్పంచ్ సత్యం, గంగాపురం సాయి, కొప్పు రామకృష్ణ, సూరపల్లి శివాజీ, నరేందర్ రెడ్డి ,రాచకొండ రమేష్, సిలివేరు సైదులు, బైకని నరేందర్, ఆత్కూరి గిరి, వెలిజాల శ్రీను, కట్కూరి శ్రీకాంత్, కొల్లూరు నవీన్, కొత్త భాను, వరికుప్పల పవన్, వేణు, ప్రదీప్ ,పవన్ ,మధు, నవీన్ రెడ్డి ,మహేష్, రామకృష్ణ, జాంగిర్ ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార నాణ్యతను పర్యవేక్షించేందుకు నూతనంగా ఫుడ్ కమిటీ ఏర్పాటు

**కమిషనర్ ఎండీ యూసుఫ్**



మిర్యాలగూడ,జూన్ 11,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఉన్న హొటళ్లు ,రెస్టారెంట్లు,ధాభాలు, బేకరిలు,ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో నాణ్యమైన ఆహారం వినియోదారులకు అందించేలా పర్యవేక్షణకు ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఫుడ్ కమిటీ ని ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ మంగళవారం విలేఖరులకు తెలిపారు. కమిటీలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ ఏ.కిరణ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగీ అయిన పర్యావరణ ఇంజనీర్ వి.శ్వేత ఉంటారని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించేలా వాటిపై పర్యవేక్షణకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని కమిషనర్ కోరారు.అదేవిధంగా కార్యాలయ పనులు సజావుగా జరిగేందుకు సీనియర్ అసిస్టెంట్ కె. హనుమాన్ ప్రసాద్ కు అకౌంట్ సెక్షన్, సీనియర్ అసిస్టెంట్ ఎంఎ. షహబాజ్ కు పెన్షన్ సెక్షన్, సబార్డినేట్ సిహెచ్. మణికి ష్రాఫ్ గా బాధ్యతలు అప్పగించినట్టు తెలిపారు. ఆయన వెంట ఆర్ఓ టీ.కళ్యాణి, అకౌంటెంట్ డి.కళ్యాణి ఉన్నారు.

## నేటి నుండి పాఠశాలలు పునః ప్రారంభం

**ప్రభుత్వ పాఠశాలలకు దుస్తులు పాఠ్యపుస్తకాల పంపిణీ**

**ఎంఈఓ నకిరేకంటి రవి**



పెన్ పహాడ్ జూన్ 11(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల కొరకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ,నోటు పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేసిన మండల విద్యాధికారి నగరికంటి రవి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోట్ పుస్తకాలు సుమారు 15000 , టెక్స్ట్ పుస్తకాలు ఎనిమిది వేలు మొత్తం 23 వేల పుస్తకాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నేటి నుండి పాఠశాలల పున ప్రారంభం కావున అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్లు విద్యా కమిటీ మెంబర్లు గ్రామంలో ఉన్న విద్యావేత్తలు పేరెంట్స్ సహకారంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచిత యూనిఫామ్ దుస్తులు అందించాలని పాఠశాలలో పున ప్రారంభం పండుగ వాతావరణం లో ప్రారంభించాలని అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకరికంటి రవి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్, పి శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి ,మేకల రాజశేఖర్, సీఆర్పీలు సైదయ్య, వహీద్, నాగు పాల్గొన్నారు

## బడి ఈడు పిల్లలను బడికి పంపించాలి

మునగాల జూన్ 11 (ప్రజా జ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నేలమర్రి గ్రామంలో ఇంటింటికి తిరిగి పిల్లల తల్లిదండ్రులకు కలిసి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడ్వాయి, విజయ రాఘవపురం, రేపాల, నరసింహుల గూడెం, కలుకోవా, ఈదుల వాగు తండా గ్రామాలలో పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని ర్యాలీని నిర్వహించారు. మాధవరం పాఠశాలలో బడిబాటలో భాగంగా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో పిల్లలకు దాతల సహకారంతో నోటుబుక్ లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాలు, విద్యార్థులు ,సి ఆర్ పి ఆర్ వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**చెరుకుపల్లి నాగార్జున**



పెన్ పహాడ్ జూన్ 11(ప్రజా జ్యోతి): ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఫోటోగ్రాఫర్స్ సంఘం జిల్లా నాయకులు చెరుకుపల్లి నాగార్జున మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటోగ్రాఫర్లు జీవనం వెళ్లక వృత్తిపరంగా సీజన్లో పనిచేసుకొని జీవనం గడుపుతున్నారు ప్రస్తుత పిల్లల బడి ఫీజులతో ఇంటి కిరాయిలతో కుటుంబ ఖర్చులతో జీవనం భారమైందని ప్రభుత్వం నుండి ఫోటోగ్రాఫర్లకు జీవనం కొరకు వృత్తిపరమైన లోన్లు ఇచ్చి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లను ఆదుకోవాలని ఆయన కోరారు.

## అంగన్వాడి సెంటర్లను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి



మునగాల జూన్ 11 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలోని ఆకుపాముల, కోదండరాంపురం గ్రామాలలోని మిషన్ భగీరథ పై మొబైల్ యాప్ సర్వే మరియు జిల్లా పరిషత్ పాఠశాల అంగన్వాడి సెంటర్లను జిల్లా పంచాయతీ సురేష్ కుమార్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయన వెంట మండల పంచాయతీ అధికారి భూపాల్ రెడ్డి ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కందుకూరి పరుశరాములు జన్మదిన వేడుక

తిరుమలగిరి జూన్ 11 (ప్రజా జ్యోతి): తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ మండల నాయకుడు కందుకూరి పరుశురాములు జన్మదిన వేడుక టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కందుకూరి బాబు బర్ల ఎంకన్న కందుకూరి నరేష్ శంకర్ సురేష్ రమేష్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

